

ఇంటర్వ్యూ

నేను చేసిన అభివృద్ధి గ్రామగ్రామాన కనిపిస్తోంది

- కేంద్రాన్ని ఒప్పించి రూ. 12 వేల కోట్ల నిధులు తెచ్చా
- ఇద్దరు మాజీ ఎంపీలు ప్రజల కోసం చేసిందేమిటో చెప్పాలి
- ఆరు గ్యారంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి
- నీటి వాటాపై కాంగ్రెస్ మాట్లాడడం సిగ్గు చేటు
- 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

'నియోజకవర్గ అభివృద్ధికి 12 వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాను. గ్రామగ్రామాన నేను చేసిన అభివృద్ధి కనిపిస్తున్నా.. ఏం చేశావని అడుగుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం తీగలగుట్టపల్లి ఆర్వోబీకి నిధులు ఇవ్వలేమని చేతులెత్తేస్తే కేంద్ర ప్రభుత్వాన్ని సేతుబంధన్ పథకం కింద నిధులు తెప్పించి పనులు ప్రారంభించాం. రహదారుల పనులు చురు కుగా సాగుతున్నాయి. మళ్లీ గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తా'.. అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ మంగళవారం 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు... వివరాలిలా ఉన్నాయి...

ఆంధ్రజ్యోతి: ఎంపీగా నియోజకవర్గానికి నయాపైసా తేలేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.. మీరేమంటారు?

బండి సంజయ్: కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటై నన్ను ఓడిం చేందుకు అబద్ధాలు చెబుతున్నారు. 12 వేల కోట్లకు పైగా నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేశాను. నేను చేసిన అభివృద్ధి గ్రామగ్రామాన కనిపిస్తోంది. కరోనా సంక్షోభ సమయంలోనూ కేంద్రాన్ని ఒప్పించి కరీంనగర్ -వరంగల్ ఫోర్‌లేన్ విస్తరణ పనులకు 2,146.86 కోట్లు, కరీంనగర్- జగిత్యాల ఫోర్‌లేన్ విస్తరణకు 2,151.35 కోట్లు, ఎల్కతుర్తి-సిద్దిపేట రోడ్డు విస్తరణ పనుల కోసం 5,78.85 కోట్లు తీసుకువచ్చాను. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం విషయంలో కేసీఆర్ ప్రభుత్వం చేతు లెత్తేస్తే సేతుబంధన్ పథకం కింద కేంద్ర నుంచి 154.85 కోట్లు విడుదల చేయించాం. సీఆర్ఐఎఫ్ ద్వారా 328.5 కోట్లు, కరీంనగర్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి 51.8 కోట్లు తీసుకువచ్చి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయించాం. శాతవాహన యూనివర్సిటీకి 12 బీ హోదా తీసుకువచ్చాం. ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చాం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా 8,041 ఇళ్లకు 145 కోట్ల నిధులు మంజూరు చేయించా. అమృత్ 1.0 కింద 281 కోట్లతో 12 ప్రాజెక్టులు, అమృత్ 2.0 కింద 583.27 కోట్లతో 11 ప్రాజెక్టులు గుర్తించాం. పీఎం స్వనిధి ద్వారా 46,974 మంది స్ట్రీట్ వెండర్స్‌కి 76.48 కోట్ల రుణ సాయం అందించాం. ఉజ్వల యోజన కింద 50,647 కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ ఇప్పించా. సిరిసిల్ల చేనేత గొప్పతనం దేశమంతా తెలిసేలా కృషి చేశాను.

● స్మార్ట్‌సిటీ నిధులు, హైవేలకు నిధులు మా చొరవతోనే వచ్చాయని బీఆర్ ఎస్ అభ్యర్థి అంటున్నారు కదా?

➡ స్మార్ట్ సిటీ పథకం 2015లో ప్రారంభమైతే నాడు ఎంపీగా ఉన్న అపర మేధావి కేంద్రమిచ్చిన నిధులను కేసీఆర్ దారి మళ్లిస్తే ఎందుకు నోరు విప్పలేదు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ పనుల అవకతవకల విషయంలో అప్పటి ప్రభుత్వాన్ని కేంద్రం చివాట్లు పెట్టింది నిజం కాదా? కేసీఆర్ అవినీతి, నిధుల దారి మళ్లింపు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోయి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో అధికారులను నిలదీశాను. నిధులను వారంలో జమచేయకపోతే వడ్డీతో సహా వసూలు చేస్తామని కేంద్రం హెచ్చరించే దాకా పట్టించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మా ఘనతే అని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారు. కరీంనగర్-వరంగల్, ఎల్కతుర్తి-సిద్దిపేట ఫోర్ లైన్ విస్తరణ పనులకు నిధులు మంజూరైంది నా హయాంలోనే.. స్వయంగా ప్రధాని మోదీనే పనులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే అత్యధికంగా కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల (సీఆర్ఐఎఫ్) నిధి కింద నిధులు తీసువచ్చా.

● రాముడి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయడం తప్ప బండి సంజయ్ చేసిందేమి లేదని మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ పదే పదే విమర్శిస్తున్నారు?

➡ వేర్వేరు పార్టీలో ఉన్నా వారిద్దరి మధ్య లోపాయికారి ఒప్పందం ఉంది. అభివృద్ధి గురించి నేను మాట్లాడుతుంటే వాళ్లు చర్చను పక్క దారి పట్టించేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. రాముడి పేరు వింటే వాళ్లకు అంత భయమెందుకు? దేవుడి పేరు వింటే భయపడేది సైతాన్‌లు, భూతాలు, దయ్యాలు మాత్రమే. మరి వాళ్లు ఏ కోవకు చెందిన వాళ్లో ఆలోచించుకోవాలి. అయోధ్యలో రామమందిర నిర్మాణం దేశంలోని హిందువులందరి కల. కరసేవకుల త్యాగాల స్ఫూర్తితో రామ మందిరాన్ని నిర్మించిన ఘనత బీజేపీది. వాళ్లకు దమ్ముంటే బాబర్, తుగ్లక్ పేరుపై ఓట్లు అడగాలి. ఎవరికి ఓటు వేయాలో ప్రజలే నిర్ణయించుకుంటారు.

● ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు.. మీకు సంతృప్తి నిచ్చిందా?

➡ తెలంగాణ ప్రజలను అరిగోస పెడుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గల్లీలోకి ఈడ్చుకొచ్చి గడీల పాలనను బద్దలు కొట్టినం. కేసీఆర్ పాలనలో విసిగిపోయిన, అన్యాయాలకు గురైన ప్రజలందరికీ అండగా ఉంటూ పోరాటాలు చేసిన. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం నా పోరాటాల ఫలితంగానే అన్నో, ఇన్నో నోటిఫికేషన్లు ఇచ్చింది. ఆర్టీసీ ఆస్తులు అమ్మకుండా ప్రజా సంపదను రక్షించా. రైతుల పక్షాన అలుపెరగని పోరాటాలు చేశా. పాలకులు ఫాంహౌస్‌కే పరిమితమై సమస్యలను గాలికి వదిలివేస్తే ప్రజా సంగ్రామ యాత్రతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచా.

● ఆరు గ్యారెంటీలు అమలయ్యాయి. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మాకే ఓట్లేస్తారని కాంగ్రెస్ ధీమాతో ఉంది.. మీరేమంటారు?

➡ కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల కార్డులో మొత్తం 11 హామీలున్నాయి. వీటిని వంద రోజుల్లో పూర్తి అమలు చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పింది. వీటిపై ప్రశ్నిస్తుంటే హామీలన్నీ అమలు చేశామని ప్రచారం చేస్తూ జనాన్ని మోసం చేసేందుకు సిద్ధమైంది. దొంగ హామీలు ఇవ్వ డం, మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. కాంగ్రెస్ నేత లకు చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

● తెలంగాణ జలాలను కొల్లగొట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని, గోదావరి నీటి వాటాను తేల్చిన తరువాతే నదుల అనుసంధానం పనులు ప్రారంభించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ డిమాండ్ చేస్తున్నారు.. దీనిపై మీరేమంటారు?

➡ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడి కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అక్రమంగా ఏపీకి దోచిపెట్టిన నేతలు కూడా నీటి జలాల పంపిణీపై మాట్లాడుతున్నారు. జనం నవ్వుకుంటున్నారనే సోయి కూడా లేకుండా అపర మేధావి మాట్లాడుతున్నాడు. గోదావరి, కృష్ణా జలాలు, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదు. కమీషన్లకు కక్కుర్తి పడి కట్టిన ప్రాజెక్టులన్నీ కూలి పోతున్నాయి. మొన్న కాళేశ్వరం, ఇవాళ పెద్దపల్లి-ఓడేడు బ్రిడ్జి ఇందుకు నిదర్శనం.

● తెలంగాణలో బీజేపీ ఎన్ని సీట్లు గెలుస్తుందని మీ అంచనా?

➡ ఐపీఎల్ మాదిరిగానే దేశంలో ఇండియన్ పొలిటికల్ లీగ్ రసవత్తరంగా ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో నరేంద్రమోదీ కెప్టెన్సీలో బీజేపీ 400 సీట్లతో విజేతగా నిలవబోతోంది. రాష్ట్రంలో జరిగే తెలంగాణ పొలిటికల్ లీగ్ (టిపిఎల్)లో కిషన్‌రెడ్డి నాయకత్వంలో 17 సీట్లు సాధించి టీపీఎల్‌నూ కైవసం చేసుకుంటాం.

● బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. దీనికి మీ సమాధానం?

➡ నిజానికి చీకటి ఒప్పందాలు, అవినీతిపై విచారణ లేకుండా రాయబారాలు నడుపుతూ డ్రామాలాడుతోంది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే.. బీఆర్ఎస్ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని 2004లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారాన్ని పంచుకున్నాయి ఆ రెండు పార్టీలు ఢిల్లీలో బీజేపీకి వ్యతిరేకంగా టెంట్లు కూడా పంచుకుంటున్నాయి.

● బండి సంజయ్ హిందువులను రెచ్చగొట్టి లబ్ధి పొందడమే పనిగా పెట్టుకున్నారని మీ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారు.. దీనిపై ఏమంటారు?

➡ నేను ఏనాడు హిందూ ధర్మాన్ని రాజకీయం కోసం వాడుకోలేదు. హిందూ ధర్మ రక్షణ కోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధంగా ఉండి పోరాడుతా. హిందువులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేది ఎంఐఎం పార్టీ. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతానని ఒవైసీ చెబితే చర్యలు తీసుకోకుండా ఆ పార్టీతో బీఆర్ఎస్ పదేళ్ల పాటు కలిసి పనిచేసింది. ప్రభుత్వ మనుగడ కోసం ఒవైసీతో అంటకాగుతోంది కాంగ్రెస్ పార్టీ. కరీంనగర్ కేంద్రంగా హిందువులను గతంలో కించపరిచి మాట్లాడింది ఎవరో తెలుసు. హిందువుల మనోభావాలు దెబ్బతింటుంటే మౌనంగా ఉండడం నాకు చేతకాదు. మేము పక్క హిందుత్వ వాదులం. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా కుహనా లౌకిక వాదులం కాదు.

● మీరు గెలిస్తే కేంద్ర మంత్రి అవుతారని మీ పార్టీ నేతలే చెబుతున్నారు . దీనిపై మీ కామెంట్?

➡ నేను బీజేపీ సైనికుడిని.. కరీంనగర్ ప్రజల సేవకుడిని. మోదీ బాటలో నడిచే కార్యకర్తను. పార్టీ అప్పగించిన పనిని వంద శాతం నిర్వహించడమే నా బాధ్యత. నాకు ఏలాంటి బాధ్యత గుర్తింపు ఇవ్వాలో మోదీ, జేపీ నడ్డా, అమిత్‌షా ఆధ్వర్యంలో జాతీయ నాయకత్వం నిర్ణయిస్తుంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశమిచ్చి తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం, హిందూ ధర్మ రక్షణ కోసం ప్రజా సమస్యలపై పోరాడే అవకాశం బీజేపీ కల్పించింది. నా కష్టాన్ని ప్రతిసారీ పార్టీ గుర్తించింది. సామాన్య కార్యకర్తనైన నాకు మూడు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఎంపీగా అవకాశం కల్పించింది. రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. జాతీయ ప్రధాన కార్యదర్శిని చేసింది. భవిష్యత్తులో ఎలాంటి అవకాశం ఇవ్వాలో పార్టీ ఆలోచిస్తుంది. పార్టీ ఇచ్చే ఏ బాధ్యతనైనా శిరసావహిస్తూ పనిచేసే సైనికుడిని నేను.

ఘనంగా వీరహనుమాన్ విజయయాత్ర



ర్యాలీలో వీరహనుమాన్ విగ్రహం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి శాలివాహన పండరీనాథ్

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 23: చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూపరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయయాత్రను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గాంధీ రోడ్ రామాలయం వద్ద వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి శాలివాహన పండరీనాథ్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం పూర్తయిన సందర్భంగా ఈ సారి హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకున్నామన్నారు. యాత్ర



వీర హనుమాన్ విజయయాత్రలో పాల్గొన్న మహిళలు

సంద ర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ సేవా ప్రముఖ్ కోమాళ్ల రాజేందర్‌రెడ్డి, గోరక్ష విభాగ్ ప్రముఖ్ వుట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, భజ రంగదళ్ జోనల్ కన్వీనర్ తోట ప్రదీప్, సహ సంయోజక్ కన్నం శంకర్, నగర సం యోజక్ రాజేందర్, మాతృశక్తి మహిళా సంయోజిక సంగీత పాల్గొన్నారు.

రేపు బండి సంజయ్ నామినేషన్

● హాజరుకానున్న గుజరాత్ సీఎం భూపేందర్‌పటేల్

భగత్‌నగర్, ఏప్రిల్ 23: ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ గురువారం నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ పార్ల మెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ సీఎం భూపేందర్ పటేల్ హాజరవుతార న్నారు. నామినేషన్ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణు లు ఉదయం 8 గంటలకు ఎస్సారార్ కళాశాలకు తరలి రావాలని కోరారు.

12 మంది నామినేషన్లు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు 12 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఇందులో ముగ్గురు అభ్యర్థులు రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందజేయగా, తొమ్మిది మంది మొదటి సెట్ నామినేషన్లను సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థులుగా జహేదా బేగం, పెద్దపల్లి శ్రావణ్, కట్కూరి ఎనోస్, మేకల అక్షయ్‌కుమార్, గుడిసె మోహన్, సూరం చంద్రశేఖర్, పేరాల మానసరెడ్డి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పంచిక అశోక్ రెండు సెట్ల నామి నేషన్లను అందజేశారు. నేషనల్ నవ క్రాంతి పార్టీ అభ్యర్థిగా కడ్తాల అనిల్‌రెడ్డి నామినేషన్ వేశారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కోట శ్యాంకుమార్, పిడిశెట్టి రాజు, పొత్తూరి రాజేందర్ మంగళవారం రెండో సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

వంద శాతం సిజేరియన్లు చేసే ఆసుపత్రులపై కఠిన చర్యలు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23: ప్రసవం కోసం వచ్చే మహిళలకు వందశాతం సిజేరియన్లు చేసే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుప త్రులు, గైనకాలజిస్టులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ బర్త్ పోర్టల్ అప్‌డేట్, సి సెక్షన్, ప్రైవేటు ఆసు పత్రుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఆడ మగ శిశువు గుర్తించి తెలపడం, అబార్షన్లు మొదలైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి కాన్పు కోసం వచ్చిన గర్భిణులకు సాధారణ ప్రసవం చేసేం దుకు ప్రయత్నించాలన్నారు. ప్రసవం అయిన వెంటనే వారి సమాచారాన్ని ఈ బర్త్‌లో నమోదు చేయాలని సూచించారు. నర్సింగ్‌హోమ్స్‌లో అబార్షన్ ఆడిట్ నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లలో గర్భంలో ఉన్నది ఆడ, మగ తెలియ చేయకూడదన్నారు. డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లు, అబార్షన్లు చేస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పాతవి రెన్యూవల్ చేసుకోవాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డీటీసీవో కేవీ రవీందర్‌రెడ్డి, జువేరియా, డాక్టర్ చందు, డీఐవో సాజిదాఅతహరి, పీవోడీడీటీ రాజగోపాల్, మల్లికార్జున్, డీఎఫ్‌వో వెంకన్న, డాక్టర్ సనా జువేరియా పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ కావలెను
బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ ఫీల్డ్‌లో అనుభవం కల్గిన సూపర్‌వైజర్ కావలెను. అర్హత 10th/ఇంటర్ ఆకర్షణీయమైన సాలరీ ఇవ్వబడును.
సంప్రదించండి:- ప్రొప్రైటర్:
మహాలక్ష్మి బిల్డర్స్
కమాన్ దగ్గర, రాఘవేంద్రనగర్, కరీంనగర్
సెల్: 7382997333

బండి సంజయ్.. ఆత్మ విమర్శ చేసుకో..

- హిందూ ధర్మం, దేవుళ్ల గురించి నువ్వా మాకు చెప్పేది
- నదుల అనుసంధానం, ప్రజా సమస్యలపై స్పందించు
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: నోటికి ఏది వస్తే అది అర్థరహితంగా మాట్లా_డడం కాదు.. ఎంపీగా బండి సంజయ్ ఏం చేశాడో ఆత్మ విమర్శ చేసుకోవాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నదుల అనుసంధానంతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, దీనిపై ఎంపీ బండి సంజయ్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఉత్తర తెలంగాణ ప్రజల బతుకులు ఆగమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నదుల అనుసంధానం ప్రక్రియను నిలిపివేయాలని, గోదావరి జలాల వాటాలను తేల్చాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బదునాం చేయాలనే కాంగ్రెస్ సర్కార్ ఆలోచనతో మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మించక పోవడంతో నాలుగునెలల్లో 50 టీఎంసీల గోదావరి జలాలు వృధాగా పోయాయన్నారు. కాఫర్ డ్యామ్ నిర్మించి ఉంటే మిడ్ మానేర్, లోయర్ మానేర్ నిండుకుండల్లా ఉండేవని, సాగు, తాగునీటి ఇబ్బందులుండేవి కాదని తెలిపారు. హిందూ ధర్మం, దేవుళ్లు అంటూ ఎంపీ సంజయ్‌కుమార్ మాట్లాడుతారని, దేవుళ్ల పేరుతో డ్యామ్‌లు, బ్యారేజీలను నిర్మించిన మాకు దేవుళ్ళ గురించి చెబుతారా అంటూ మండిపడ్డారు. ధర్మం అంటే తన పని తాను చేయాలని, ఎంపీగా ఏమి చేశావో నీ ధర్మమేమిటో ఆలోచించుకోవాలని సంజయ్‌కి సూచించారు. తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల అనుమతుల కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈనెల 15న కేంద్ర ప్రభుత్వం గంగా, మహానది, గోదావరి, కృష్ణ, పెన్నా, కావేరి నదుల అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేయాలని లేఖలు రాసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎవరూ పట్టించుకోరని తెలంగాణ జలాలను దోపిడీ చేసేందుకు ఎంవోయూపై లేఖ రాసిందని విమర్శించారు.దీనిపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందన ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగం సాగునీటి కోసం ఏళ్ల తరబడి ఇబ్బందులు పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతుల బాధలు తొలిగిపోయాయని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు మేచినేని అశోక్‌రావు, పుట్ట నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

● రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రైతులను రాష్ట్రప్రభుత్వం అన్ని రంగాల్లో మోసం చేస్తోందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. మండలంలోని ముంజంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ధాన్యాన్ని విక్రయించిన రెండు రోజులలో రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు పడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడునల్ల గోవిందరెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

మోదీ వ్యాఖ్యలను సుప్రీం సుమోటోగా తీసుకోవాలి

- బండి సంజయ్‌కి చదువు, భాష, సంస్కారం లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 23: దేశ సార్వభౌమత్వానికి విఘాతం కలిగించేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు చేశారని, ఆయన వ్యాఖ్యలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని రాష్ట్ర రవాణా, బీసీసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి దశ ఎన్నికలల్లో ఉత్తర భారతదేశంలో మారుతున్న సమీకరణాలు చూసి మోదీ భయపడుతున్నారన్నారు. త్వరలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై అధికారిక ప్రకటన వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి నామినేషన్ వేయనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

జరుగుతున్న ప్రచారం తప్పని, ఆయనతో తాను మాట్లాడానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీలో ఎవరితో విభేదాలు లేవన్నారు. తెలంగాణను పార్లమెంట్‌లో అవమానపరిచే విధంగా మాట్లాడినా కూడా ఎంపీ బండి సంజయ్ సుద్దపప్పువలె మిన్నకుండా కూర్చున్నాడన్నారు. తాను మాత్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడి... అధికార పార్టీలో ఉండి సస్పెండ్ అయ్యానని గుర్తు చేశారు. ఎంపీగా బండి సంజయ్ ప్రత్యేకంగా ఏం నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు ప్రణాళికను రూపొందించి ప్రతి మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు. కరీంనగర్ ఎంపీ సీటు గెలవబోతున్నమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పెద్దల సూచన మేరకు, ఉమ్మడి జిల్లా నాయకులమందరం వెలిచాల రాజేందర్ రావు నామినేషన్‌లో పాల్గొన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణగౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్‌రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● వినోద్‌కుమార్ వలస పక్షి...

కరీంనగర్ మాజీ ఎంపీ, ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ వలస పక్షి అని, ఆయనకు కరీంనగర్ కంటే వరంగల్ మీదే మక్కువ ఎక్కువని కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు విమర్శించారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రితోపాటు కలిసి ఆయన మాట్లా డుతూ కాళేశ్వరం సబ్ కాంట్రాక్ట్ నుంచి వచ్చిన అక్రమ నిధులతో కరీంనగర్‌లో గెలవాలనుకున్నాడని అన్నారు. కరీంనగర్, వరంగల్‌కు స్మార్ట్ సిటీ తెచ్చింది తానేనని చెప్పుకుంటున్న వినోద్ కుమార్ చేసింది ఏమీలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, వినోద్ కుమార్ వలసపక్షులేనని అన్నారు. తన నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన జనసంద్రాన్ని చూస్తే కాంగ్రెస్ గెలుపు కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తనకు అండగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులను, అభిమానులను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. ఎంపీ బండి సంజయ్‌కి ప్రజా సమస్యలపై అవగాహన లేదన్నారు. సంజయ్‌కి ఓటేస్తే మన నోట్లో మనమే మట్టి పోసుకున్నోళ్లమవుతామని, ప్రజలు ఆలోచించాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ సామాన్య ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME
I, KHAN ATEEQ AHMED. R/O. H.NO. 2-7-850, MUKARAMPURA, KARIMNAGAR. IN MY PASSPORT (NO.M 0496963) MY PARENTS NAME ENTERED AS RASHEED AMED KHAN & RAEEMUNNISA BEGUM. BUT MY PARENTS ACTUAL NAMES ARE " RASHEED AHMED KHAN " & " RAHEEM UNISA ".
AJK-15217

CHANGE OF NAME
I , POCHAMPALLY VENKATSWAMY, S/O. POCHAMPALLY KOMURAIAH, R/O.H.NO. 1-101, BHOOPATHIPURAM, SULTANABAD, PEDDAPALLY. HAVE CHANGED MY NAME AS " POCHAMPALLY VENKATASWAMY "S/O. POCHAMPALLY KOMURAIAH.
AJK-15217

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

సూర్యరథంపై కొలువుదీరిన రాములోరు



ఇల్లందకుంటలో శోభాయాత్ర



సూర్యరథంపై స్వామివారు



ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

● ఇల్లందకుంటలో వైభవంగా శకటోత్సవం

ఇల్లందకుంట, ఏప్రిల్ 23: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా సూర్యరథం (చిన్న రథం)పై స్వామివారు కొలువుదీరారు. మంగళవారం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం శకటోత్సవం పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు (ఎడ్ల బండ్లు) ప్రదర్శనతో ఆలయం తిరుమాడ వీధుల గుండా ప్రదర్శన చేశారు. స్వామివారిని చిన్నరథంపై కొలువుదీర్చగా ఆలయ మాడ వీధుల గుండా డప్పుచప్పుళ్లు, మంగళవాయిద్యాలు, మేళా తాళాల నడుమ రామనాస్మరణ చేస్తూ ఊరేగించారు.

సైదాబాద్ గ్రామం నుంచి వచ్చిన మేకల బండ్లు ఆలయ మాడ వీధుల గుండా ప్రదర్శించారు. చిన్నరథంపై విహారిస్తూ భక్తులను కటాక్షించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

యువకుడి ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 23: సిరిసిల్ల పట్టణంలోని బోయవాడకు చెందిన మానుకోల మనోజ్‌కుమార్ (26) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సిరిసిల్ల టౌన్ సిఐ రఘుపతి వివరాల ప్రకారం.. పట్టణంలోని బోయవాడకు చెందిన మనోజ్‌కుమార్ అగ్రహారం సమీపం లోని ఓ కారు సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 21న మనోజ్ తల్లిదండ్రులు ఓ పెళ్లికి హాజరయ్యేందుకు హైద్రాబాద్ వెళ్లారు. పెళ్లికి వస్తానని తల్లిదండ్రులకు చెప్పిన మనోజ్ సోమవారం అర్థరాత్రి తర్వాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణానికి ఒడిగట్టాడు. మంగళవారం మధ్యాహ్నం వరకు ఇంటి తలుపులు తీయడం లేదని పక్కింటివారు పిలిచినా ఎవరూ కనిపించకపోవడంతో తలుపులు తీసి లోపలికి వెళ్లిచూస్తే బెడ్‌రూంలో మనోజ్ శవమై కనిపించాడు. ఈ విషయాన్ని వెంటనే అతని తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. మనోజ్ మృతిచెందాడని తెలుసుకున్న తల్లిదం డ్రులు, సోద రుడు హైద్రాబాద్ నుంచి వచ్చారు. తమ కుమారుడు మనోజ్‌కు గత మూ డు నెలలుగా కార్ల కంపెనీలో వేతనం ఇవ్వకపోవడం వల్లనే మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమో దుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ రఘుపతి తెలిపారు. కాగా మనోజ్ లోన్‌యాప్ వేధింపుల వల్లనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని సోషల్ మీడియాలో వైరల్ అయింది.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 23 : డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఐదుగురు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్ష పడినట్లు కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరీం ఉల్లాఖాన్ తెలిపారు. మోతాదుకు మించి మద్యం సేవించి తనిఖీలలో ఇటీవల పట్టుబడిన 20 మంది వాహనదారులను మంగళవారం కరీంనగర్ మున్సిఫ్ కోర్టులో హాజరుపరచగా ఐదుగురు వ్యక్తులకు 3 రోజులు జైలుశిక్ష, 10 వేలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారని సీఐ తెలిపారు. మిగతా 15 మంది వాహనదారులకు 27,500 రూపాయల జరిమానా విధించారన్నారు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల
PURATCHI THALAPATHY VISHAL IN రత్నం
GET READY FOR THE HAT TRICK COMBO
STORY - SCREENPLAY - DIALOGUE - DIRECTION HARI
DEVI SRI PRASAD M.SUKUMAR T.S.JAY
ZEE STUDIOS STONE BENCH FILMS
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల
డిమాంటీ కాలనీ
DEMONTE COLONY
మీ అభిమాన థియేటర్లలో
CONTACT NO: 9290524744

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల
రుద్రాక్షపురం
GANESH BHARI 9296509333

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల
మల్లెమొగ్గ
HR PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 8008191341 / 9848028739

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల
సీతా కళ్యాణ వైభోగమే
DREAM GATE PRODUCTIONS THROUGH V.R.KOLLI 9849761038

SUPER HIT నేడే చూడండి
తెప్ప సముద్రం
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ 6.00,9.15
SRIMANI ENTERTAINMENTS 9849703118

RE-RELEASE BLOCKBUSTER
FAST FILLING ALL OVER LOWEST TICKET RATES
హ్యాపీ డేస్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం
గీతాంజలి మళ్ళీ వచ్చింది
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మేఘా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 4వ వారం
STAR BOY SHATTERING RECORDS
టిల్లు స్క్వేర్
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

BLOCKBUSTER RATINGS FOR THE BLOCKBUSTER BOYS
మంజుమ్మల్ బాయ్స్
NOW IN THEATRES
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం
SUMMER FAMILY ENTERTAINER
ఫ్యామిలీ స్టార్
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

రూ.7,400 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఏప్రిల్ 23: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,400 పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 20మంది రైతులు 323క్వింటాళ్ల విడి పత్తి, తొమ్మిది మంది రైతులు 16క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.7,400, కనిష్ఠ ధర రూ.5,800 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

ధర్మారంలో నగదు పట్టివేత

ధర్మారం,ఏప్రిల్23: ధర్మారం మండల కేంద్రంలోని జక్కన్నపల్లి రాష్ట్ర రహదారిపై మంగళవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏపీ09టిఏ5072 వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఉన్న కరీంనగర్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన దొమ్మట రాములు అనే వ్యక్తి వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా రూ.98,500నగదును స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ద్విచక్ర వాహనం పైనుంచి పడి యువకుడు మృతి


దేవేందర్ (ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 23: ద్విచక్ర వాహనం నుంచి పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల శివారులో జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం మండలంలోని మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల దేవేందర్ (35) సోమవారం రాత్రి తన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై జగ్గయ్యపల్లె నుంచి కాల్వ శ్రీరాంపూర్‌కు వచ్చి అదే రోజు రాత్రి తిరిగి వెళుతుండగా మండల కేంద్రం శివారులోని రహదారిపై ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి పడి ఉప్పుల దేవేందర్ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం మృతి చెంది ఉన్న ఉప్పుల దేవేందర్‌ను చూసి కుటుంబ సభ్యులకు గ్రామస్థులు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య జ్యోతితో పాటు కుమారుడు ఉన్నాడు. దేవేందర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

రెండు కార్లు ఢీ : తప్పిన ప్రమాదం

మానకొండూర్, ఏప్రిల్ 23 : మండలంలోని రంగపేట గ్రామ శివారులో మంగళవారం రెండు కార్లు ఢీకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. రంగపేట గ్రామానికి చెందిన మహేందర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి తన ఇంటికి టిఎస్12ఈడబ్ల్యూ 3994 నెంబరు గల కారులో వస్తుండగా వీణవంక మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన గణేష్ టిఎస్02 ఎఫ్ఈ2505 నెంబరు కారులో వెల్ది నుంచి రంగపేటకు వస్తున్నాడు. మూల మలుపు వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవ్వరికి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పినప్పటికి కార్లు ధ్వంసం అయ్యాయి.

రెండు ఇసుక ట్రాక్టర్లు ఢీ : ఒకరికి తీవ్రగాయాలు

మానకొండూర్, ఏప్రిల్ 23 : మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో రెండు ఇసుక ట్రాక్టర్లు ఢీకొన్న ప్రమాదంలో ఒక్కరికి తీవ్రగాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని లింగాపూర్ మానేరు వాగు నుంచి ఇసుకను కరీంనగర్‌లో అన్‌లోడ్ చేసి తిరిగి వస్తున్న ట్రాక్టర్, మానేరు వాగు నుంచి ఇసుకతో వెల్లుతున్న మరో ట్రాక్టర్‌ల డ్రైవర్‌లు అతివేగంగా నడుపుతూ జగ్గయ్యపల్లి వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లింగాపూర్‌కు చెందిన రమేశ్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పాలకుర్తి,ఏప్రిల్ 23: కన్నాల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు బసంత్‌నగర్ ఎస్‌ఐ ఆర్ స్వామి తెలిపారు. అయన తెలిపిన వివరాల మేరకు ఆ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు గుర్తుతెలియని మృతదేహాన్ని చూసి కన్నాల గ్రామ పంచాయతీ సెక్రెటరీకి చెప్పారని,అతను చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు.సెక్రెటరీ ఆషాడపు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. సుమారు 50,60 సంవత్సరాల మధ్య ఉంటుందని, మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో చెట్టుకుఉరి వేసుకొని వేలాడుతూ ఉందన్నారు. గుర్తుపట్టిన వారు బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

బాబ్లీ కోర్టుకు హాజరైన తెలంగాణ ఎమ్మెల్యేలు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: తెలంగాణ రైతుల భూములు సాగునీరు లేక ఎడారిగా మారుతుంటే చూడలేక సాగునీటి కోసం పోరాటంలో భాగంగా మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు వద్ద ఆందోళనకు దిగిన కేసులో తెలంగాణకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కోర్టుకు హాజరయ్యారు. బాబ్లీ కేసు విచారణలో భాగంగా మంగళవారం మహారాష్ట్రలోని బాబ్లీ సెషన్ కోర్టుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, చింతకింది విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతు షిండే, కెఎస్ రత్నం హాజరయ్యారు. అయితే బాబ్లీకి వ్యతిరేకంగా నాడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యేలు ప్రస్తుతం వేర్వేరు పార్టీలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా వారు కోర్టులో కలుసుకొని పాత జ్ఞాపకులను గుర్తు చేసుకున్నారు.

యువకుడి దారుణ హత్య


మహిపాల్‌రెడ్డి

మల్యాల, ఏప్రిల్ 23: మండలంలోని రాజారం శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. మల్యాల ఎస్సై అబ్దుల్ రహీం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామన్నపేటకు చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి(35) అనే యువకుడు చికెన్ సెంటర్‌లలో దినసరి కూలిగా పని చేస్తుంటాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిన మహిపాల్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు చోట్ల గాలించారు. మంగళవారం రాజారం ఎస్సారెస్పీ కెనాల్ వద్ద అతని మృతదేహం అనుమానాస్పద స్థితిలో కనిపించింది. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఆనవాళ్లు గుర్తు పట్టకుండా దహనం చేయడంతో పాటు మృతదేహంపై అరటి పళ్ల డబ్బాలు పెట్టారు. మృతదేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బ్యాంక్ లాకర్ మీద పడి ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో నూతనంగా బిగించేందుకు తీసుకువచ్చిన లాకర్‌ను మంగళవారం వాహనంలో నుంచి దింపుతున్న క్రమంలో మీదపడి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తి పరమేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాలు నుజ్జునుజ్జయింది. బ్యాంకులో బంగారం దాచుకునేందుకు లాకర్‌ను ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు అధికారులు హైదరాబాద్‌లోని వ్యాపారి వద్ద కొనుగోలు చేశారు. వాహనంలో తీసుకు వచ్చిన లాకర్‌ను దింపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పరమేశ్‌పై పడింది. 20 టన్నుల బరువు కల్గిన లాకర్ మీద పడడంతో సుమారు రెండు గంటల పాటు కింద ప్రాణాలతో కొట్టుమిట్టాడాడు. స్థానికులు జేసీబీ తెప్పించి వ్యక్తి పైనున్న లాకర్‌ను తొలగించారు. గాయాల పాలైన పరమేశ్‌ను మొదట సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

మతి స్థిమితం లేని యువతిపై వృద్ధుడి అత్యాచారం

ఓదెల ఏప్రిల్ 23: ఓదెల మండల కేంద్రంలో మంగళవారం మతి స్థిమితం లేని యువతిపై అదే గ్రామానికి చెందిన రాచర్ల రాజమల్లు (70) అనే వృద్ధుడు అత్యాచారానికి పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. యువతి కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పనులకు వెల్లగా ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై కన్నేసిన ప్రబుద్ధుడు యువతిపై అత్యాచారం చేశాడు. ఇంతకు ముందు కుడా సదరు యువతిని లైగిక వేధింపులకు గురిచేయగా కాలనీవాసులు బుద్ధి చెప్పారు. యువతి కుటుంబ సభ్యులు ఉపాధి పనులు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన తర్వాత యువతి తన తల్లికి జరిగిన సంఘటనను వివరించింది. బాధిత కుటుంబం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్‌ఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

ఎస్‌యూ పీజీ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23: శాతవాహన యూనివర్సిటీ పీజీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను www.satavahana.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కొండగట్టు కాషాయమయం

● ఘనంగా హనుమాన్ చిన్న జయంతి ●స్వామిని దర్శించుకున్న వేలాది భక్తులు


ముడుపు కడుతున్న భక్తులు

మల్యాల, ఏప్రిల్ 23: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి సందర్భంగా తరలివచ్చిన భక్తజనంతో కొండగట్టు కిక్కిరిసింది. అంజన్న దీక్షాపరుల సంకీర్తనలతో స్వామి పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకించాయి. అంజన్న దీక్షాపరులతో కొండగట్టు పుణ్యక్షేత్రం మంగళవారం రాత్రి కాషాయవర్ణాన్ని పులుముకుంది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో అంజన్న దీక్షాపరులు కొండపైకి చేరుకుని 41, 21, 11 రోజుల దీక్ష బూనిన వారు మాల విరమణ చేశారు. ఘాట్ రోడ్డు, మెట్లదారుల గుండా వచ్చిన దీక్షాపరులతో కొండంతా భక్తజనంతో నిండింది.

కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా చైత్ర పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఈ జయంతిలో భాగంగా అంజన్నకు విశేష అభిషేకం, తులసీ అర్చన, శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలంకరణ నిర్వహించారు. ఈవో చంద్రశేఖర్, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్ర ప్రసాద్ స్వామి, రఘు ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, మారుతీ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాల విరమణ చేసిన భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

● ఎండలు.. ఎన్నికలు..

ఇటీవల వేసవి ఎండలు దంచి కొడుతుండడంతో పాటు లోక్‌సభ ఎన్నికల ప్రభావం హనుమాన్ భక్తులపై పడినట్లైంది అయింది. దీక్షాపరులు, భక్తుల రద్దీ కాస్త తగ్గింది. గతంలో హనుమాన్ జయంతి రోజు, ఒక్క రోజు ముందు లక్షలాదిగా భక్తులు తరలి రాగ ఈ సారి వేలల్లో రావడం ఎండల ఎఫెక్ట్‌గా పేర్కొంటున్నారు. రెండు నెలల క్రితం జరిగిన సమ్మక్క సారక్క జాతర సమయంలో లక్షలాదిగా వచ్చిన భక్తులు అంజన్నను దర్శించుకోగా ప్రస్తుత సమీప ఆలయాల్లోనే మాల విరమణ చేసినట్లు ఆలయ వర్గాలు అభిప్రాయపడుచున్నాయి.

● జయంతిలో పాల్గొన్న కమిషనర్

హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా దేవాదాయ కమిషనర్ హనుమంతరావు మంగళవారం జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. కొండపైన ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ వెంట ఆలయ ఈవో చంద్రశేఖర్, జాతర ప్రత్యేక అధికారి కృష్ణప్రసాద్, ఆర్డీవో మధుసూధన్ తదితరులు ఉన్నారు. అలాగే చిన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంజన్నను దర్శించుకున్నారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కొండపైన పర్యటించి పోలీస్ బందోబస్తు చర్యలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, చూడాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.


అంజన్న దీక్షాపరులు


రాత్రి వేళ ఆలయం వద్ద భక్తులు


ఆలయంలో భక్తులు


కొండగట్టులో దీక్షాపరులు

ఆర్టీసీ బస్సు కింద పడి భక్తుడి మృతి

కొడిమ్యాల, ఏప్రిల్ 23: కొండగట్టు ఆంజనేయస్వామి చిన్న జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం అపశ్రుతి చోటు చేసుకుంది. మండలంలోని దబ్బుతిమ్మయ్యపల్లి గ్రామ శివారులో బొజ్జ పోతన పార్కింగ్ ప్రాంతంలో మంగళవారం అసావత్ లక్ష్మన్(55) వేములవాడ డిపోకు చెందిన ఉచిత ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా కిందపడి తీవ్రగాయాలపాలైనట్లు ఎస్సై సందీప్ తెలిపారు. చేతులకు, తలకు తీవ్రగాయాలు కాగా అతనిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికె మృతి చెందాడని వైద్యులు చెప్పినట్లు ఎస్సై తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్లు ఎంజీ తండాకు చెందిన అసావత్ లక్ష్మన్, అతని భార్య, కుమారుడు, కోడలు తదితరులు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు బస్సు ముందు చక్రాల కింద భక్తుడి కాళ్లు, చేతులు పడ్డాయి. చికిత్స కోసం 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు అసావత్ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఘటనపై కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

● రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

వేములవాడ, ఏప్రిల్ 23 : శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వేములవాడకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణోత్సవాన్ని రాజన్న క్షేత్రంలో ఘనంగా నిర్వహించారని అన్నారు. వేసవికాలంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. దేవాలయానికి సంబంధించిన గోశాలలో కోడెలు మృత్యువాత పడుతుండడం, కొన్ని కోడెలు గల్లంతవ్వడం వంటి విషయాలపై ప్రశ్నించగా తాను దేవాదాయ శాఖ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించానని తన దృష్టికి వచ్చిన అంశాలపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రస్తుతం తాను కేవలం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం మాత్రమే వేములవాడకు వచ్చానని, ఇతరత్రా సమస్యలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.


కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

● అంతకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఈఓ డి కృష్ణ ప్రసాద్ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

వడదెబ్బతో ఇద్దరి మృతి

● బాలరాజుపల్లిలో రైతు, విలోచవరంలో ఉపాధి కూలీ మృతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 23: వడదెబ్బతో మంగళవారం ఇద్దరు మృతి చెందారు. వేములవాడ మండలంలో ఓ రైతు మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన నాగుల బాలయ్య (55) సోమవారం వ్యవసాయ పనులలో భాగంగా వడ్లు ఆరబోయడానికి వెళ్లాడు. సాయంత్రం అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వేములవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మృతుడికి భార్య దేవేంద్ర, కొడుకు, కూతురు ఉన్నారు.

● మంథని రూరల్ : మండలంలోని విలోచవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లి వడదెబ్బతో అక్కపాక లక్ష్మి(55) మంగళవారం మృతి చెందింది. లక్ష్మి గ్రామ శివారులోని ఊర చెరువు వద్దకు పూడిక తీత పనులను ఉదయం 7 గంటల సమయంలో వెళ్లింది. పని ముగించుకొని ఇంటికి వెళ్దామనే సమయంలో సుమారు 10 గంటల సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై కింద పడిపోయింది. ఆమెను గమనించి తోటి కూలీలు నీళ్లు తాగించగా వాంతులు చేసుకుంది. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. మృతురాలికి భర్త లింగయ్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వడదెబ్బతో మృతి చెందిన అక్కపాక లక్ష్మి పార్థివ దేహాన్ని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సందర్శించారు. ఎంపీపీ కొండ శంకర్, ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్, ఆర్ల సందీప్, గోరంకల సురేష్‌లతో పాటు తదితరులు సైతం మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోవడంతో పాటు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీ లక్ష్మి మృతి చెందడంతో సంఘటన స్థలాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్‌రాథోడ్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్లు సత్యనారాయణ, అమృత్‌కుమార్ పరిశీలించారు.

ఓడేడులో ఈదురుగాలులకు కింద పడ్డ గర్డర్‌లు

● ఈదురుగాలుల బీభత్సం

ముత్తారం ఏప్రిల్ 23: మండలంలోని ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరు వంతెన గర్డర్లు సోమవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు కుప్పకూలి కింద పడ్డాయి. 2016 ఆగస్టులో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రూ.49 కోట్ల నిధులతో చేపట్టిన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సదరు కాంట్రాక్టర్ పనులు నత్తనడకన సాగిస్తూ కాలయాపన చేశారు. అలాగే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను నిలిపివేశాడు. మరోమారు రెండో దఫాగా రూ.11కోట్ల నిధులను అదనంగా మంజూరు చేసినప్పటికీ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి కొంత వరకు చేశారు. పిల్లర్ల పైన పెట్టిన గర్డర్‌ల కింది భాగంలో ఉంచిన కర్రలు చాలా కాలంగా అలాగే ఉండంతో చెదలు పట్టి సోమవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు కుప్పకూలి కింద పడ్డాయి. రాత్రివేళ కావడం, జన సంచారం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా, గత సంవత్సరంలో వచ్చిన భారీ వరదలకు పిల్లర్లు కుంగిపోవడమే కాకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో భారీ యంత్రాలు ఇసుకలో కూరుకుపోయాయి.

హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగ్‌ల వినియోగంపై నిషేధం విధించిన నగర పాలక సంస్థ అధికారులు మంగళవారం నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్, మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ కె.స్వామి, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వినియోగిస్తున్న హోటళ్ళు రెస్టారెంట్ల యజమానులపై కేసు నమోదు చేసి 22వేల రూపాయల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

విద్యుత్ సిబ్బందికి ముగిసిన శిక్షణ

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23: టీఎస్ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో రెండు రోజులుగా సిబ్బందికి కొనసాగుతున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఉద్యోగుల చేత భద్రత నిబంధనలు తప్పకుండా పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డి ఒక గంట శిక్షణ ఇచ్చారు.

30 నుంచి ఎంఫార్మసీ పరీక్షలు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23: ఎస్‌యూ పరిధిలోని ఎం.ఫార్మసీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్30 నుంచి మేనెల 3వ తేదీ వరకు జరగనున్నట్లు ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీ రంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

●బి.ఫార్మసీ ఐదవ మరియు ఆరో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల30 నుంచి మూడు, నాలుగో సెమిస్టర్ పరీక్షలు మే నెల మొదటి తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఎస్ యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్ వి శ్రీ రంగ ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. మూడు, ఐదవ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నాలుగు, ఆరో సెమిస్టర్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఎదుట ఖరీదుదారుల ధర్నా

జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 23: రైతులకు చెల్లించాల్సిన డబ్బులను పోలీస్‌లు పట్టుకోవడాన్ని నిరసనిస్తూ ఖరీద్‌దారులు వ్యవసాయ మార్కెట్ ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు చెల్లించాల్సిన నగదును బ్యాంకు నుంచి డ్రా చేసి తీసుకు వస్తుండగా పోలీస్‌లు పట్టుకున్నారని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన డబ్బులని చెప్పిన కూడా డబ్బులు పట్టుకోవడం బాధాకరం అన్నారు. ఇలా అయితే తాము రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయలేమన్నారు. పత్తి విక్రయించిన రైతులకు డబ్బులు ఎలా చెల్లించాలో చెప్పాలన్నారు. స్పందించిన మార్కెట్ కార్యదర్శి గూగులోతు రెడ్యానాయక్ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఖరీద్‌దారులు నిరసన విరమించారు.

ఇళ్ల కూల్చివేత కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైం, ఏప్రిల్23: నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించి అక్రమంగా పలు ఇళ్లను కూల్చి వేసి స్థానికులను భయభ్రాంతులను గురిచేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసి మంగళవారం రాత్రి రిమాండ్‌కు తరలించామని కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ ఆదర్శనగర్‌కు చెందిన మొహమ్మద్ లతీఫ్ (38) 2017 జూలైలో కరీంనగర్ రేకుర్తిలోని సర్వే నెంబర్ 194లోని 61వ ప్లాట్, 248 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, సిద్దిపేట జిల్లా ప్రశాంత్‌నగర్‌కు చెందిన సయ్యద్ జైనాబీ భర్త నిజామొద్దీన్ నుంచి కొనుగోలు చేశాడు. ఈ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం సంబంధిత గ్రామ పంచాయతీలో అనుమతి పొంది ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాడు. 2023 మే 13న విద్యానగర్‌కు చెందిన బారాజు రత్నాకర్‌రెడ్డి, సాయినగర్‌కు చెందిన చందా శంకర్‌రావు, రేకుర్తికి చెందిన బకిట్ సాయి, జ్యోతినగర్‌కు చెందిన పిట్టల మధు, ముకరంపురకు చెందిన షాహిద్‌ఖాన్ అనే ఐదుగురు వ్యక్తులతో పాటు మరి కొంతమంది దౌర్జన్యంగా ఇంట్లో చొరబడ్డారు. బాధితుడి కుటుంబ సభ్యులను బలవంతంగా ఇంటిలో నుంచి బయటకు నెట్టి వేసి, ఆ ఇంటిని ఎక్స్‌కావేటర్‌తో కూల్చివేశారు. పక్కనే కాలనీలో ఉన్న మరికొందరి పేదల ఇళ్లు కూడా కూల్చేసి, మీకు ఈ భూమిపై ఎలాంటి హక్కు లేదని చెబుతూ నకిలీ ధ్రువ పత్రాలు చూపించారు. సయీద్ ఖాన్ వారసులతో డెవలప్‌మెంట్ కింద అగ్రిమెంట్ కూడా అయిందని, దానికి సంబంధించిన ఒక నకిలీ జిరాక్స్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ కాపీ చూపించారు. వెంటనే ఇళ్ల ఖాళీ చేయాలని లేదంటే చంపేస్తామని బెదిరింపులకు గురి చేశారు. ఈ మేరకు బాధితుడు లతీఫ్ కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన కొత్తపల్లి పోలీసులు విచారణ అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని వెల్లడైనందున ఐదుగురిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాగా 14రోజుల రిమాండ్ విధించారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

● కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

గంగాధర, ఏప్రిల్ 23: రైతులను మోసం చేసిన కాంగ్రెస్ వారిని ఓట్లడిగే హక్కులేదని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంటు కిసాన్‌మోర్చా సమ్మేళనం గంగాధరలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ డిసెంబరు వరకు రైతులకు 2లక్షల రుణమాఫీ, వడ్లకు 5వందల బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రైతులకు మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. 77ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు రైతుల భూములను పాసు బుక్కులో నమోదు చేయలేదని రైతులను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు ఓట్లు ఎందుకు వేయాలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను బండి సంజయ్ తెచ్చి కరీంనగర్‌లో ప్రారంభిస్తే తానే తెచ్చానని వినోద్‌కుమార్ చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కరీంనగర్‌లో భూ కబ్జాలలకు పాల్పడ్డ రౌడీ షీటర్లని ధరణి పేరుతో రైతుల నుంచి గుంజిన లంచాలు వాపస్ ఇచ్చి బీఆర్‌ఎస్ ప్రచారానికి రావాలన్నారు. తాలు తరుగు పేరుతో రైతు కల్లా వద్ద దోచుకున్న బందిపోటు దొంగలకు వినోద్‌కుమార్,కేటీఆర్,కేసీఆర్ నాయకులని విమర్శించారు. దశాబ్దం పాటు పరిపాలించిన రైతుకు అన్యాయం చేసిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులకు చింత బరిగెలతో ప్రజలు తరుముతారని హెచ్చరించారు. రైతులకు ఎకరాకు 30వేల ఎరువుల సబ్సిడీ, ప్రతి రైతుకు ఆరువేల కిసాన్ నిధి, నాణ్యమైన విద్యుత్, పంటకు మద్దతు ధర పదేళ్లలో 50 శాతం పెంచిన విషయం, రామగుండం లాంటి ఒక్కో ఎరువుల కర్మాగారాన్ని 6500 కోట్లతో పునరుద్ధరించిన విషయాలను కిసాన్ మోర్చా నాయకులు గ్రామగ్రామాన వివరించాలన్నారు. 12వేల కోట్లతో అభివృద్ధిచేసిన బండి సంజయ్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కిసాన్ మోర్చా నాయకులు కృషి చేయలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, బీజేపీకిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

డీసీసీ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ వార్ రూం ఇన్‌చార్జి పవన్ మల్లాది

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్23: కరీంనగర్ ఇందిరా భవన్ (డీసీసీ కార్యాలయం)లో మంగళవారం డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే, కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మండల, బ్లాక్, పట్టణ అధ్యక్షులతో ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలి.. ప్రజల వద్దకు ఎలా వెళ్లాలి.. ప్రతి బూత్‌లలో మెజారిటీ ఎలా సాధించాలి.. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వంటి పలు అంశాలపై నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వార్ రూం ఇంఛార్జి పవన్ మల్లాదిలు వివరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వెలిచాల రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణగౌడ్, ఆరేపల్లి మోహన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నాయకులు పులి ఆంజనేయులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కరీంనగర్ అర్బన్/సైదాపూర్, ఏప్రిల్ 23: మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో మంగళవారం కరీంనగర్‌లో సైదాపూర్ మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సైదాపూర్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో వేంకేపల్లి మాజీ సర్పంచ్ మునుపాల రవి, శివరాంపల్లి మాజీ ఎంపీటీసీ అమృత్‌సింగ్, వెంకేపల్లి మాజీ వార్డుసభ్యులు ఆలేటి శ్రీనివాస్, దుంపేటి ఆంజనేయులు, గడ్డం శేఖర్, జంపాల సదానందంలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ చైర్మన్ కొత్త మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్డి రాజు, నాయకులు రాకేష్, తిరుపతినాయక్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

న్యాయమూర్తి శ్రీవాణికి ఘనంగా వీడ్కోలు



న్యాయమూర్తి శ్రీవాణికి సన్మానం చేస్తున్న జిల్లా జడ్జి బి.ప్రతిమ

కరీంనగర్ లీగల్, ఏప్రిల్23: కరీంనగర్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.శ్రీవాణి సికింద్రాబాద్ ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయిన సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో న్యాయమూర్తి శ్రీవాణికి ఘనంగా వీడ్కోలు తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ వీడ్కోలు సమావేశానికి జిల్లా జడ్జి బి.ప్రతిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బార్ అసోసియేషన్ కార్యవర్గం న్యాయమూర్తి శ్రీవాణిని సన్మానించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మహిళా న్యాయవాదులు శ్రీవాణిని సన్మానించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కుసుంబా కృష్ణారావు, ఆర్ దేవేందర్ రెడ్డి,కనుకుల సంజీవరెడ్డి, శ్రీరాములు, లింగంపల్లి నాగరాజు,కెవి రమణారావు, కిరణ్ కుమార్, రావుఫ్, రజని, అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి బేత మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

'పుస్తకాలు వారసత్వ సంపద'

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 23: పుస్తకాలు ప్రపంచ వారసత్వ సంపద అని విద్యార్థులు వాటిని చదివేలా అలవాటు చేసుకోవాలని జూబ్లీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జలజారాణి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని జూబ్లీనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బాలకవుల సమ్మేళన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు జలజరాణి అధ్యక్షతన తెలుగు ఉపాధ్యాయుడు రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీనత్ బేగం, ఆసిఫ్ అలీ, చంద్రమౌళి, మమత, ఎమీ ఆసిఫ్ అలీ, ఉదయబాను, జీనత్ బేగం, పొన్నాల పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు కాలువ కబ్జాపై అధికారుల విచారణ



హుజూరాబాద్‌లో కాలువను పరిశీలిస్తున్న అధికారులు

హుజూరాబాద్, ఏప్రిల్ 23: హుజూరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో గల మోడల్ చెరువు నుంచి గుండ్ల చెరువుకు వెళ్లే కాలువ కబ్జాకు గురైందని మూడురోజుల క్రితం కొలిపాక సమ్మయ్య అనే వ్యక్తి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, స్పందించిన అధికారులు మంగళవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని, నీటి పారుదల శాఖ ఏఈ రవిచంద్ర, ఆర్ఐ శేఖర్‌లు కాలువ వద్దకు వెళ్లి పరిశీలించారు. కొంత మేరకు కాలువ కబ్జాకు గురైందని, నిర్ధారణకు వచ్చారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని అధికారులు పేర్కొన్నారు.

రోడ్లపై ధాన్యం పోస్తే కేసులు నమోదు

జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 23: రోడ్లపై ధాన్యం పోస్తే కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ వరంగంటి రవి అన్నారు. మంగళవారం మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామ పరిధిలో గల వీణవంక రోడ్డులో ధాన్యం ఆరబెట్టిన రైతులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఖాళీ స్థలాలు, ఇండ్ల వద్ద ధాన్యం ఆరబోసుకోవాలన్నారు. పోలీస్‌లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ

తిమ్మాపూర్, ఏప్రిల్23:మండలంలోని వచ్చునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పులేటి సతీష్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు ఉన్నారు.

వాగేశ్వరిలో ఘనంగా స్వాగతోత్సవం



స్వాగతోత్సవ వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు

తిమ్మాపూర్, ఏప్రిల్23: వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్పార్క్ ఫీస్ట్ 23 24 పేరుతో స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధన కోసం సంకల్ప బలంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా చిన్న హనుమాన్ జయంతి

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 22: ఆలయాల్లో మంగళవారం చిన్న హనుమాన్ జయంతి పూజలను ఘనంగా నిర్వహించారు. హనుమదాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హె లీప్యాడ్‌గ్రౌండ్ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో మేయర్ సునీల్‌రావు-అపర్ణ దంపతులు, కమిటీ సభ్యులు, ప్రశాంతనగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబసభ్యులు, ఈట ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. రాంనగర్ రమాసహిత సత్యనారాయణస్వామి, అభయాంజనేయస్వామి దేవాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ఆలయ చైర్మన్ చల్ల హరికృష్ణ పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హనుమాన్ భక్తులు పట్టణంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో అర్చకుడు భాస్కర్‌శర్మ, లోకేష్, సిబ్బంది, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

●**వీణవంక:** మండలంలోని మామిడాలపల్లి నుంచి వీణవంక మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయానికి బజరంగ్‌దళ్, బీజేపీ పార్టీ మండల శాఖల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, నర్సింహరాజు, నరేష్‌గౌడ్, పుప్పాల రఘు, సమ్మయ్య, గోపీనాథ్, సురేందర్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.





ప్రశాంత్‌నగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు, హుజూరాబాద్‌లో ర్యాలీ

●**జమ్మికుంట రూరల్:** పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

●**మానకొండూర్:** మండలంలోని మానకొండూర్, అన్నారం, కొండపల్కల, గంగిపల్లి, గట్టుదుద్దెనపల్లి, చెంజర్ల గ్రామాలలో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానకొండూర్‌లోని ఆలయం నుంచి భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

●**రామడుగు:** దేశరాజ్‌పల్లి గ్రామ పరిధిలోని ఔదరిపల్లిలోని వీరాంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ ధ్వజస్తంభ యాగశాల కొరకు జగన్నాధం, విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో పూజలు ప్రారంభించారు.

●**గంగాధర:** గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో హనుమాన్ మాలధారులు ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాసారంలో మాజీ సర్పంచ్ వేముల దామోదర్ ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్లను పంపిణీ చేశారు.

●**సైదాపూర్:** సైదాపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హనుమాన్ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

ముదిరాజ్ నాయకులకు సన్మానం



సన్మానం చేస్తున్న నాయకులు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23: తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులుగా పండుగ బాలును ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దినేష్, కేడీసీసీ బ్యాంక్ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, కరీంనగర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పండుగ నాగరాజు, పట్టణ ఏడు ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు కోలకానీ నరసయ్య, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు పోలు లక్ష్మణ్, బండారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23: వాసవి వాగ్దేవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో పున్నమి రోజు కుంకుమ పూజ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అశోక్‌నగర్‌లోగల వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి నెల పున్నమి రోజున కుంకుమ పూజను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ జంధ్యం మాధవి, వాగ్దేవిక్లబ్ చార్టర్ ప్రెసిడెంట్‌గా జ్ఞాపికను అందచేశారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు చందా విజయలక్ష్మి, వాగ్దేవిక్లబ్ కార్యదర్శి స్వరూప పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్23: మండలంలోని ఇరుకుల్ల గ్రామంలో ఇండియన్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచ్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి ఉట్కూరి రాధ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 57మంది వృద్ధులకు చికిత్సలు నిర్వహించారు. వివిధ రకాల టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, మెడికల్ ఆఫీ సర్ డాక్టర్ యంఎల్ఎస్ రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

'రావూస్'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వేడుకల్లో పాల్గొన్న రావూస్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: నగరంలోని భగత్‌నగర్ రావూస్ పాఠశాలలో కిండర్ గార్డెన్ యూకేసీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటలు, పాటలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రావూస్ పాఠశాల డైరెక్టర్ నిత్యరావు, అకాడమిక్ డైరెక్టర్ శశిరేఖ, ప్రిన్సిపాల్ రహమాన్ పాల్గొన్నారు.

బండి సంజయ్ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తావా?

-మంత్రి పొన్నంకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి సవాల్



మాట్లాడుతున్న గంగాడి కృష్ణారెడ్డి

భగత్‌నగర్, ఏప్రిల్ 23: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తావా అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా హుందాగా వ్యవహరించాల్సిన పొన్నం ప్రభాకర్ మతిభ్రమించి వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ డి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, కార్పొరేటర్స్ అనూప్, కసార్ల ఆనంద్, రాపర్తి విజయ, బండ సుమరమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థికి ప్రైవేట్ విద్యాసంస్థల మద్దతు



మాట్లాడుతున్న యాదగిరి శేఖర్‌రావు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: కరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు మద్దతు ప్రకటించాయి. ఈమేరకు మంగళవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రస్మా మాజీ చైర్మన్, ముఖ్యసలహాదారుడు యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపు కోసం కృషిచేస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వేణుగౌడ్, రమేశ్, రవీందర్‌రెడ్డి, మధుసూదన్, రవి, రాజుయాదవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



జమ్మికుంటలో చేనేత కార్మికులతో మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, ఏప్రిల్ 23: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మిగిలి ఉన్న రూ.15కోట్ల చేనేత వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని చేనేత సొసైటీని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంటలో రూ.80లక్షలు, హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలో రూ.6కోట్లు, ఉమ్మడి జిల్లాలో రూ.15కోట్లు చేనేత వస్త్రాలు మిగిలి ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, లేని ఎడల పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేనేత వస్త్రాలను మొత్తం కొనుగోలు చేసి వారికి అండగా నిలిచారన్నారు. రూ.5లక్షల ప్రమాద బీమా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ రోడ్ షో

సైదాపూర్, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సైదాపూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే రోడ్ షో, కార్నర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాలకు ఎక్స్‌లెన్సీ అవార్డు

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 23: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు అకాడమిక్ ఎక్సలెన్సీ అవార్డు వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ మంగళవారం తెలిపారు. బ్రేనో విజన్ సంస్థ దేశంలోని వివిధ కళాశాలను పరిశీలించి ఈ అవార్డులను ప్రధానం చేస్తుందని, ఇందులో భాగంగా 2022-23 విద్యా సంవత్సరానికి భారత్ అకాడమిక్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏఐసీటీఈ చీఫ్ కో ఆర్డినేటర్ బుద్ధ చంద్రశేఖర్ చేతుల మీదుగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్ ఈ అవార్డు అందుకున్నారని తెలిపారు. దీనిపై కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కళాశాల కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సైదాపూర్, ఏప్రిల్ 23: మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ ఇటీవల మృతి చెందగా తన స్నేహితులు, దాతల ద్వారా సమకూరిన రూ.1,20,000లు వెంకటేష్ కూతురుపై పోస్టాఫీసులో డిపాజిట్ చేసి స్థానిక ఎస్సై జన్ను ఆరోగ్యం చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు పాస్‌బుక్‌ను అందజేశారు. కార్యక్రమంలో మునిపాల అశోక్, గడ్డం శేఖర్, పల్లపు బాలకృష్ణ, మండల రమేష్, మెడవేని రమేష్, శ్రీకాంత్, సద్గునచారి, అనిల్ కుమార్, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఏసీపీ



ఘన్ముక్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ

ఇల్లందకుంట, ఏప్రిల్ 23: మండలంలోని మల్యాల, సిరిసేడు, ఇల్లందకుంటలోని పోలింగ్ బూత్‌లను హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ మంగళవారం సందర్శించారు. అదేవిధంగా సిరిసేడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సందర్శించి అక్కడ ఉన్నటువంటి సిబ్బంది, ఇతర శాఖలాధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ కోరె కిశోర్, ఎస్ఐ రాజకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

● వీణవంక: మండలంలోని ఘన్ముక్ల, వల్భాపూర్, వీణవంక, ఎల్బాక, చల్లూరు గ్రామల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ పరిశీలించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్,ఎస్సై తోట తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట ఆలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

ఇల్లందకుంట, ఏప్రిల్ 23: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జమ్మికుంట బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సుధాకర్ మాట్లాడుతూ బాల్య మిత్రులు సేవా సమితిని ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు చేస్తూ ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుడిమిల్ల బలరాం, బత్తిని సాంబయ్య, గుండా సురేందర్, మట్ట వాసుదేవారెడ్డి, కొక్కుల రాజేందర్, ప్రకాష్, సమ్మయ్య, వెంకటేష్, శ్రీనివాస్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

ఇల్లందకుంట, ఏప్రిల్ 23: మండల కేంద్రంలో చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ శోభయాత్ర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో స్థానిక హెచ్‌పీ పెట్రోల్ పంపు నుంచి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వరకు డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాలు చేస్తుండగా అశ్వవాహనంపై స్వామివారు శోభయాత్ర చేశారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, కుమారస్వామి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, విజయ్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు

రామడుగు ఏప్రిల్ 23: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో మంగళవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ డిపో మేనేజర్ సస్పెండ్

● మరో ఐదుగురు ఉద్యోగులపై వేటు

హుజూరాబాద్, ఏప్రిల్ 23: హుజూరాబాద్ ఆర్టీసీ డిపో కార్యాలయంలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత వారం రోజుల క్రితం హుజూరాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ రూ.20వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విదితమే.డిపో మేనేజర్ శ్రీకాంత్‌ను సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ విజిలెన్స్, ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎంలు డిపో కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై విచారణ జరిపారు. ఏసీబీ అధికారులకు పట్టుబడిన డిపో మేనేజర్ శ్రీకాంత్‌కు సహకరించినందుకు సూపరింటెండెంట్ సురేందర్, బుకింగ్ ఏడీసీ వెంకటయ్య, చాట్ కంట్రోలర్ రాజమ్మ, డ్రైవర్ సీహెచ్ రవీందర్, మెకానిక్ జాఫర్‌లను సస్పెండ్ చేశారు. డిపోలో పనిచేసే మరో ఇద్దరిపై కూడా వేటు పడే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

ఆస్తి పన్ను చెల్లించి రిబేట్ పొందండి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23: నగరంలోని ఇంటి యజమానులు 2024-25 ఆర్థిక సంవత్సరపు ఆస్తిపన్నులను ఏప్రిల్ 30లోగా చెల్లించి ప్రభుత్వం కల్పించిన ఐదుశాతం రిబేట్‌ను పొందాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోరారు. రిబేట్‌కు ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎన్నీల ముచ్చట్లు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 6: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో విద్యానగర్ సేయింట్ జార్జ్ పాఠశాలలో మంగళవారం 132వ ఎన్నీల ముచ్చట్ల సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత ఆంగ్లోపన్యాసకుడు గందె సరశురామారవు మాట్లాడుతూ మానవ నాగరికత సుసంపన్నం కావడంలో పుస్తకం మహత్తర పాత్ర పోషించిందని అన్నారు. తెరవే అధ్యక్ష, కార్యదర్శులు సీవీ కుమార్, దామరకుంట శంకరయ్య సమన్వయకర్తలుగా వ్యవహరించగా బూర్ల వెంకటేశ్వర్లు, గాజోజు నాగ భూషణం, నడిమెట్ల రామయ్య పాల్గొన్నారు. తల్లివేరు కవితా సంకలనాన్ని విలాసాగరం రవీందర్ విశ్లేషించారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23: స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మల్లేశం అనే డయాలసిస్ పేషంట్ కుటుంబానికి మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సరిత, శ్రీనివాస్, ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద క్రీడాకారుడికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ తమ సంస్థ సభ్యుడు గోగురి శ్రీనివాస్‌రెడ్డి కూతురు క్రితిక జన్మదినం సందర్భంగా నగరంలోని కోతిరాంపూర్‌కు చెందిన పేద క్రీడాకారుడు ఎం.వినయ్‌కుమార్‌కు ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. జార్ఖండ్‌లో జరగనున్న ఈవెంట్‌లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయాన్ని తాము అందించనట్లు చెప్పారు. సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత నాగయ్య మృతికి మంత్రి సంతాపం

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 23: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు టి నాగయ్య మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఆంగ్లభాష ప్రాముఖ్యతపై అవగాహన

కరీంనగర్‌రూరల్, ఏప్రిల్23: అంతర్జాతీయ ఇంగ్లీష్ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నగునూర్ గ్రామం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు వ్యాసరచన, ఉపన్యాసం పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సమత పాల్గొన్నారు.

హైటెన్షన్ వైర్లను తొలగించాలి

కరీంనగర్ రూరల్, ఏప్రిల్23: మండలంలోని దుర్శేడ్ పాఠశాలపై నుంచి హైటెన్షన్ వైర్లు ఉన్న లైనును వెంటనే తొలగించాలని పాఠశాల ప్రిన్సిపాల్ జానకిదేవి విద్యుత్‌శాఖ ఎస్ఈకి వినతిపత్రం అందించారు. ఈదురు గాలులు వచ్చినపుడు కొమ్మలు విరిగి వైర్లు తెగే ప్రమాదం పొంచి ఉన్నదన్నారు. పిల్లలకు ప్రాణహాని కలగకుండా వైర్లను తొలగించాలని కోరారు.

అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

భగత్‌నగర్, ఏప్రిల్ 23: అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, జిల్లా అధ్యక్షుడు అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు రోహిత్‌పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

సైదాపూర్, ఏప్రిల్ 23: సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని బీజేపీ నేత బొమ్మ శ్రీరాంచక్రవర్తి పరామర్శించారు. ఆయన వెంట శ్రీనివాస్, నాగరాజు, అశోక్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

ఇల్లందకుంట, ఏప్రిల్ 23: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్య చేకూరుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుబ్బెట రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఉచిత కంటి వైద్య శిబిరం

హుజూరాబాద్, ఏప్రిల్ 23: హుజూరాబాద్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం రిటైర్డ్ ఉద్యోగులకు మేడి విజన్ కంటి ఆస్పత్రి హైద్రాబాద్ వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 30మంది రిటైర్డ్ ఉద్యోగులకు వైద్యులు చేకూరి బాలాజీ, షేక్ ఖలీలు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి గోపాల్‌రావు, గంగిశెట్టి జగదీశ్వర్, కోయల్‌కార్ దుర్గాజీ, జయవర్ధన్, చారుదత్తు, గణపతిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

చొప్పదండి,ఏప్రిల్23: మండలంలోని రుక్మాపూర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళ వారం రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.

● మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహోత్సవాలు ముగిశాయి. చివరి రోజున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

● తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దావు సంపత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఎమ్మె ల్యే కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణ రెడ్డి, ఎస్ఎల్ గౌడ్, మామిడి అనిల్ పాల్గొన్నారు.